రియల్ మోసం..

వెంగళరావునగర్, ఫిబ్రవరి 8: ఇల్లు కట్టుకుందామనే సగటు జీవి ఆశల్ని అడియాశలు చేస్తున్న మోసగాళ్లు.. మహేశ్వరంలోని వెంచర్‌లో రాయితీతో ప్లాట్లు అమ్ముతున్నామంటూ రూ.4 లక్షలు పైగా వసూలు చేసి మోసగించిన శ్రీధా డెవలపర్స్ రియల్ ఎస్టేట్ సంస్థ పై మధురానగర్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. అమీన్‌పూర్‌లో నివాసముండే పైవేటు ఉద్యోగి గాజుల దేవ వరప్రసాద్ కుటుంబం ఎన్నాళ్ల నుంచో సొంతింటిని కట్టుకోవాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో ఓ ప్రకటన చూసి అమీర్‌పేటలోని శ్రీధ డెవలపర్స్‌ను సంప్రదించారు. మహేశ్వరంలోని డ్రీమ్ ఫార్మ్స్ వెంచర్‌లో 121 గజాల ప్లాట్‌ను కొనుగోలు చేశారు. ఆ ప్రాంతంలో గజం రూ.4 వేలు ఉన్నదని, ఆఫర్ ఉండటంతో డిస్కౌంట్ పోను రూ.2,700కు ఇస్తామని ఆకర్షించారు. దీంతో 2021, జనవరి నుంచి వాయిదాల పద్ధతిలో మొత్తం రూ.4,86,800 చెల్లించారు. మూడేళ్లు గడిచినా ప్లాట్ రిజిస్ట్రేషన్ కాలేదు. ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయమని కోరగా.. మాటలతో నమ్మించి జాప్యం చేశారు. సంస్థ నుంచి ఎటువంటి స్పందన లేక పోవడంతో చివరకు మోసపోయానని గ్రహించిన బాధితుడు మధురానగర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శ్రీధా డెవలపర్స్ డైరెక్టర్ వర్ల ఖాసీంతో పాటు సంస్థ మార్కెటింగ్ డైరెక్టర్ శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

ఆయుర్వేద వైద్యం పేరిట.. రూ.3 లక్షల మోసం.. కేసు నమోదు

వెంగళరావునగర్, ఫిబ్రవరి 8: ఆయుర్వేద వైద్యం పేరుతో నమ్మించి రూ.3 లక్షలకు పైగా మోసానికి పాల్పడిన ఘటన మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కోకాపేటకు చెందిన సచిన్ గుప్తా తన తండ్రి రామావతార్ గుప్తా (70)కు వెన్ను నొప్పి సమస్య ఉండటంతో చికిత్స చేయిస్తున్నారు. ఎక్కడ వైద్యం చేయించినా నయం కాలేదు. గత ఏడాది జూలై నెలలో మిషన్ వాక్ ఫిజియోథెరపీ సెంటర్‌లో ఫిజియోథెరపీ చేయించుకొని వస్తుండగా.. సుధాకర్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. తన బాబాయి కూడా ఇలానే వెన్ను నొప్పితో బాధ పడుతుంటే ఆయుర్వేద వైద్య విధానం ద్వారా చికిత్స చేయించి నయం చేయించామని నమ్మబలికాడు. తన సోదరుడు వచ్చి మీకు వైద్య విధానం గురించి వివరిస్తాడని తెలిపాడు. మరుసటి రోజు భరత్ అనే వ్యక్తి వచ్చి ఆయుర్వేద వైద్య విధానాన్ని వివరించాడు. అనంతరం కల్యాణ్‌నగర్ జంక్షన్ వద్దనున్న శారద కాంప్లెక్స్‌లోని బాలాజీ ఆయుర్వేద దుకాణానికి తీసుకెళ్లాడు. అక్కడ ఆయుర్వేద వైద్యుడిగా చెప్పుకుంటున్న ఆనంద్‌కు పరిచయం చేశాడు. వెన్ను నొప్పిని కచ్చితంగా నయం చేస్తామని.. చక్కగా నడవగలరని నమ్మబలికాడు. ఆ ఆయుర్వేద దుకాణంలో ఔషధాల కొనుగోలు కోసం జాబితాను ఇచ్చాడు. మొత్తం రూ. 3,80,814 బిల్లు అయ్యింది. బిల్లు డబ్బును చెక్ ద్వారా చెల్లించాలని, లేని పక్షంలో 24 క్యారట్ల బంగారు బిస్కెట్లు ఇవ్వాలని కోరాడు. ఆయుర్వేద ఔషధాలలో తాము స్వర్ణ భస్మం వాడుతామని, వైద్యానికి పనికి వస్తుందని చెప్పాడు. తాము ఇచ్చిన ఔషధాలతో నయం కాకపోతే.. 85% డబ్బును తిరిగి చెల్లిస్తామంటూ ఇందుకు లిఖిత పూర్వకంగా కూడా రాసి ఇచ్చాడు. వీరి మాటలను నమ్మిన సచిన్ గుప్తా ఆయుర్వేద ఔషధాలను ఇంటికి తీసుకెళ్లి.. తన తండ్రికి చికిత్స చేశారు. నెలలు గడుస్తున్నా ప్రయోజనం కనిపించకపోవడంతో వారిని నిలదీశాడు. కొన్ని రోజులు గడిచాక ఆయుర్వేద దుకాణాన్ని మూసివేసి అక్కడ నుంచి ఉడాయించాడు. జరిగిన మోసం పై బాధితుడు గురువారం మధురానగర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

తమ్ముడి చేతిలో అన్న హత్య

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 8: సొంత తమ్ముడు.. అన్న గొంతుకోసి హత్య చేశాడు. ఈ ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ పి.మధు కథనం ప్రకారం.. శాస్త్రీపురం ప్రాంతానికి చెందిన రహీం(40), ఇస్మాయిల్ సోదరులు. రహీంకు మతిస్థిమితం సరిగా లేదు. తరచూ రోడ్లపై తిరుగుతూ.. అందరితో గొడవ పడుతాడు. ఈ క్రమంలో బుధవారం రాత్రి ఇస్మాయిల్‌పై కూడా దాడి చేశాడు. బుధవారం రాత్రి జరిగిన దాడితో కోపం పెంచుకున్న ఇస్మాయిల్.. గురువారం ఉదయం కత్తితో అన్న రహీం గొంతుకోసి దారుణంగా హత్య చేశాడు. అనంతరం నిందితుడు ఇస్మాయిల్ మైలార్‌దేవ్‌పల్లి పోలీస్టేషన్‌లో లొంగిపోయాడు. ఘటనా స్థలాన్ని సందర్శించిన పోలీసులు, క్లూస్ టీమ్ వివరాలు సేకరించాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్ఐ, కానిస్టేబుళ్లపై

దాడి

ముగ్గురి అరెస్టు, రిమాండ్

మెహిదీపట్నం, ఫిబ్రవరి 8: అర్ధరాత్రి దాటినా ఆగని విందు.. చిందులతో ఇబ్బంది పడిన స్థానికులు 100 కాల్ చేసి, ఫిర్యాదు చేశారు. ఆపేందుకు వచ్చిన ఎస్ఐ, కానిస్టేబుళ్లపై విందు నిర్వాహకులు దాడి చేశారు. ఈ ఘటన ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం తెల్లవారు జామున జరిగింది. పోలీసులపై దాడిచేసిన వారిలో జూబ్లీహిల్స్ ఫైర్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ కూడా ఉండటం గమనార్హం. పోలీసుల కథనం ప్రకారం.. మెహిదీపట్నం సాయినగర్ కాలనీలో నివసించే శేషు.. అంబా గార్డెన్ సమీపంలో ఉన్న నల్లపోచమ్మ ఆలయం ఆవరణలో బుధవారం రాత్రి పుట్టిన రోజు వేడుకలను జరుపుకొన్నాడు. ఈ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ ఫైర్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న పవన్, స్నేహితులు విజయ్, శ్రీనివాస్ వచ్చారు. అర్ధరాత్రి దాటినా విందు కార్యక్రమం పూర్తి కాలేదు. మద్యం మత్తులో చిందులేస్తూ గట్టిగా అరుపులు, కేకలు పెట్టడంతో స్థానికులు ఇబ్బంది పడి.. డయల్ 100కు కాల్ చేసి, ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న ఆసిఫ్‌నగర్ ఎస్ఐ తేజ, కానిస్టేబుళ్లతో కలిసి నల్లపోచమ్మ ఆలయం వద్దకు వచ్చారు. స్థానికులు ఇబ్బంది పడుతున్నారు.. విందు కార్యక్రమాన్ని ఆపి.. వెళ్లిపోవాలని సూచించారు. దీంతో కోపోద్రిక్తులైన పవన్, విజయ్, శ్రీనివాస్ దుర్భాషలాడుతూ ఎస్ఐ తేజను కొట్టడమే కాకుండా.. బట్టలు కూడా చింపి వేశారు. అడ్డుకోవడానికి ప్రయత్నించిన కానిస్టేబుళ్లపై కూడా దాడి చేశారు. గురువారం ఉదయం ఎస్ఐ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు విచారణ చేపట్టి పవన్, విజయ్, శ్రీనివాస్‌ను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు దర్యాప్తులో ఉంది.

ఓయూలో విద్యార్థులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

అసెంబ్లీ సమావేశాలు..

విద్యార్థి నాయకుల అరెస్టు

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 8: తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు గురువారం నుంచి ప్రారంభమైన నేపథ్యంలో ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో పోలీసులు ముందస్తు అరెస్టులకు తెరలేపారు. జీవో 46ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్న విద్యార్థులను హాస్టళ్ల నుంచి అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ.. అరెస్టులతో విద్యార్థుల గొంతులను నొక్కలేరన్నారు. ఎన్ని అరెస్టులకైనా సిద్ధంగా ఉండి.. జీవో రద్దు చేసే వరకు ఉద్యమాన్ని ఆపబోమన్నారు. ఎన్నికలకు ముందు జీవోను రద్దు చేస్తామని హామీ ఇచ్చి, గద్దెనెక్కిన తరువాత దాని గురించి మాట్లాడటం లేదని మండిపడ్డారు. ఒడ్డు చేరే వరకు ఓడ మల్లన్న, చేరిన తరువాత బోడ మల్లన్న అన్నట్లుగా రేవంత్ ప్రభుత్వ వైఖరి ఉన్నదని దుయ్యబట్టారు.

జలమండలి గుర్తింపు సంఘంపై

తప్పుడు కథనాలపై ఫిర్యాదు

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 8: ఐఎన్‌టీయూసీలో జలమండలి గుర్తింపు సంఘం విలీనం అని ఒక పత్రికలో వచ్చిన వార్త కథనాన్ని తెలంగాణ వాటర్ వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ తీవ్రంగా ఖండించింది. భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్‌కు అనుబంధంగా ఉన్న వాటర్ వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ మార్చి 2022 లో జరిగిన గుర్తింపు ఎన్నికల్లో గెలిచినట్లు.. ఈ మేరకు 2024 ఏప్రిల్ 26 వరకు అధికారంలో కొనసాగే హక్కు ఉందని ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.రాంబాబు యాదవ్, బి.జయరాజ్ గురువారం నిర్వహించిన సమావేశంలో వెల్లడించారు. కార్మిక చట్టాలపై సరైన అవగాహన లేని కొందరు ఐఎన్‌టీయూసీలో జలమండలి గుర్తింపు సంఘం విలీనం అంటూ మతిభ్రమించిన ప్రకటనలు చేస్తున్నారన్నారు. కాగా, సదరు ప్రకటన చేసిన కె.రాజిరెడ్డి, ఎండీ. జహంగీర్‌లపై తగిన చర్యలు తీసుకోవాలని జలమండలి ఎండీకి, జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 8 : అతివేగంగా ద్విచక్ర వాహనం నడిపి.. ఆటోను ఢీకొట్టిన ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ప్రమాదం నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఏఎస్ఐ శ్రీనివాస్ కథనం ప్రకారం.. ముంబైకి చెందిన తంగెళ్ల కిశోర్ (41) గోల్డ్‌స్మిత్. బుధవారం ముంబై నుంచి గౌతంనగర్‌లో నివాసముంటున్న బంధువుల ఇంటికి భార్య మాధవితో కలిసి వచ్చారు. గురువారం ఉదయం భూమి రిజిస్ట్రేషన్ పని ఉన్నదని యాక్టీవాపై గౌతంనగర్ నుంచి వాజ్‌పాయినగర్‌లోని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి బయలుదేరాడు. వినాయకనగర్ ఇండియన్ మార్కెట్ వద్ద ఆర్టీసీ బస్సు వెనుకాల వెళ్తున్న కిశోర్.. ఓవర్‌టేక్ చేసి వెళ్తుండగా ఎదురుగా వేగంగా వస్తున్న ఆటోను ఢీకొట్టి కిందపడిపోయాడు. అతడి తల పైనుంచి బస్సు టైర్లు వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

పెరుగుతున్న రౌడీల ఆగడాలు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 8 (నమస్తే తెలంగాణ): గ్రేటర్‌లో రౌడీ షీటర్లను ఉక్కుపాదంతో అణిచివేసేందుకు పోలీసు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడంలేదు. బుద్ధి మార్చుకోవాంటూ ఎన్నిసార్లు కౌన్సెలింగ్ చేసినా.. రౌడీల తీరు మారడం లేదు. ట్రై పోలీస్ కమిషనరేట్ల పరిధిలో నెల రోజుల్లో జరిగిన కొన్ని నేరాల్లో రౌడీషీటర్ల పాత్ర ఉంది. సామాన్యులను హత మార్చడం, రౌడీషీటర్ల మధ్య అధిపత్య పోరాటం, పాత కక్షలతో ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ట్రై పోలీస్ కమిషనరేట్ల పరిధిలో దాదాపు 1950 రౌడీషీటర్లు ఉన్నారు. ఇందులో సగానికి పైగా రౌడీయిజానికి దూరంగా ఉన్నా.. మిగతా వారు మాత్రం రౌడీయిజాన్ని కొనసాగిస్తూ నేరాలు చేస్తున్నారు. ఇటీవల నగర పోలీస్ కమిషనర్ రౌడీషీటర్ల తీరు మార్చుకోవాలంటూ కోర్టును నిర్వహిస్తూ.. నేరాల బాట వదిలేయాలంటూ హెచ్చరించారు. మరో పక్క మిగతా కమిషనర్లు కూడా రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించడం వంటి కార్యక్రమాలతో రౌడీయిజాన్ని అదుపులో పెట్టాలనే ప్రయత్నం చేస్తున్నారు.

క్షేత్రస్థాయిలో కొరవడిన నిఘా

క్షేత్ర స్థాయిలో మాత్రం రౌడీషీటర్లపై నిఘా కొరవడింది. రౌడీషీటర్లు ఏమి చేస్తున్నారు.. ఎక్కడుంటున్నారు.. అనే విషయంపై గతంలో క్షేత్ర స్థాయిలో నిఘా ఉండేది. ఇటీవల క్షేత్ర స్థాయి నిఘా కొరవడింది. ఉన్నతాధికారులు అప్పుడప్పుడు తీసుకుంటున్న చర్యలతో కూడా ఫలితాలు రావడంలేదు. తాజాగా.. బుధవారం రాత్రి జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బీజేపీ నాయకుడిని హానీ ట్రాప్ చేసి, ఒక అపార్టుమెంట్ వద్దకు రప్పించి అతడిపై విచక్షణ రహితంగా కత్తులతో దాడి చేసి, మర్మాంగాలు కోసి కిరాతంగా హత మార్చారు. ఈ అగంతకుల ముఠాలో రౌడీషీటర్లు కూడా ఉన్నట్లు సమాచారం.

ప్రతీకార దాడులు..

ఒక రౌడీషీటర్ హత్యకు గురయ్యాడంటే.. దానికి ప్రతీకారం తీర్చుకునేందుకు మరో గ్యాంగ్ ఎత్తులు వేస్తుంటుంది. ఇందుకు రోజులు, నెలల తరబడి ఎదురు చూస్తూ అవకాశం చిక్కగానే తమ పగను తీర్చుకుంటున్నారు. ట్రై పోలీస్ కమిషనరేట్ పరిధిలో నెలలో ఒక రౌడీషీటర్‌కు సంబంధించిన హత్య వెలుగులోకి వస్తుంది. గత నెలలో రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బాలాపూర్‌లో ఒక రౌడీషీటర్ దారుణ హత్యకు గురయ్యాడు. అలాగే, కొన్ని రోజుల వ్యవధిలోనే పహాడీషరీఫ్ ఠాణా పరిధిలో మయన్మార్‌కు చెందిన శరన్నార్థి రౌడీషీటర్ చేతిలో హత్యకు గురయ్యాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో రేషన్ బియ్యం అక్రమ దందా విషయంలో వచ్చిన విబేధాలతో ఒక వ్యక్తిని రౌడీషీటర్లతో కలిసి ఒక ముఠా హతమార్చింది. కాలాపత్తార్‌లో మహ్మద్ అసద్ అనే రౌడీషీటర్, మరో ఇద్దరితో కలిసి మరో రౌడీషీటర్ అశ్వాక్‌ను హత్య చేసేందుకు కుట్ర చేసి.. పోలీసులకు దొరికిపోయాడు. ఇలాంటి ఘటనలతో స్థానిక ప్రజలు బెంబేలెత్తుతున్నారు. రౌడీషీటర్లపై క్షేత్ర స్థాయిలో నిఘా కొరవడటం వల్లే వారు రెచ్చిపోతున్నారనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. రౌడీషీటర్లపై మరింత నిఘాను కొనసాగిస్తూ, కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరమున్నదని ప్రజలు కోరుతున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్రు: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313874

WATER PROOFING

★SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-319706

★శ్రీ సాయి భవాని వాటర్ ప్రూఫింగ్ టెర్రస్, సీలింగ్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజ్ అయినా కెమికల్స్‌చే, 10 సం॥ గ్యారంటీగా చేయబడును. ఫోన్: 9948270898. NT-319236

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319663

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్రు: 9392468282, 8333030227. NT-319375

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319697

FINANCIAL SERVICES

★ఫైనాన్షియల్ సర్వీస్ మీ యొక్క కొత్త & పాత JCB, కార్, లారీలు, హిటాచి, బోర్‌వెల్ వాహనములకు లోన్స్ & ఇన్సూరెన్స్ చేయించబడును. 9848797778 / 9676795571. NT-311522

INVESTMENT

★ప్రముఖ రియల్ ఎస్టేట్, బిల్డర్స్ & INFRA కంపెనీకి పెట్టుబడి కావలెను. Monthly Returns & Land రిజిస్ట్రేషన్ చేయబడును. Ph: 8464919899. NT-319186

OLD AGE HOME

★మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319830

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: ప్రతినెల కాశీ యాత్ర, 12/05, 23/05 - చార్‌ధామ్; ★02/07 - అమరనాథ్; ★28/03, 25/04 - ముక్తినాథ్; ★11/04 - రామేశ్వరం; ★25/03 - కామాఖ్య @ 9908844377. NT-313883

PLOT FOR SALE

★605 చ.గజాల ప్లాట్ (5 గుంటలు) కేవలం రూ. 3 లక్షలు మాత్రమే నారాయణఖేడ్‌లో. స్పాట్ రిజి।, పాస్ బుక్, రైతుబంధు, PM కిసాన్. Cont: 8500664291. NT-319700

★100 ఫీట్ల రోడ్ ఫేసింగ్‌తో HMDA & RERA వెంచర్ @ ఆదిభట్ల TCS, కొంగరకలాన్ పాక్స్‌కాన్, రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు దగ్గరలో విల్లా ప్లాట్లు కలవు. 9052096001. NT-319348

★షాద్‌నగర్ టౌన్‌కి అతి సమీపంలో తక్షణ గృహ నిర్మాణానికి అనువైన DTCP/RERA (LP. 226/2023/H) వెంచర్‌లో అన్ని సదుపాయాలతో డైరెక్ట్ కంపెనీనందు ప్లాట్లు గజం: 7,499/- & 9,999/-. ఫ్రీ విజిట్‌కై: 8897390163. NT-319813

★షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో గజం: 15,999/- వేలకే HMDA Approvedతో ఇల్లు కట్టుకోవడానికి రెడీగా ప్లాట్స్ కలవు. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-319386

★ఆలేరు టౌన్‌లో (మున్సిపాలిటీ) DTCP అప్రూవ్డ్ లేఅవుట్ 12 Acres, ఓపెన్ ప్లాట్లు, Ready to Construction, All Developments, Gated Community, Low Price. Ph: 8790113173, Srinivas Netha. NT-319695

★Kundanpally Inside ORR Exit 8, Near Keesara, 200 Sq.yds. 2 Plots, East Facing Rs. 35,000/- per Sq.yard, Gated Community, Genuine Buyers Call: 9059163247. NT-313989

HMDA PLOTS

★విజయవాడ హైవేని ఆనుకొని Choutuppal దగ్గరలో 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజి. ఆ॥డె॥ Bank Loan. Ph: 9989032598. NT-319702

LAND FOR SALE

★అగ్రికల్చర్ ల్యాండ్ ఫర్ సేల్: 1 ఎకర @ బోనగిరి యాదాద్రి జిల్లా, నియర్ వివేరా హోటల్ ప్రక్కన. సంప్రదించండి: 9848031695, 6303237570. NT-313882

★నారాయణఖేడ్ దగ్గరలో 1 గుంట భూమి 1.2 లక్షలకు, 5 గుంటలకు 5 లక్షలు మాత్రమే, 1 ఎకరానికి 19.9 లక్షలు భూమి అమ్మకానికి కలదు + మార్కెటింగ్ టీం కావలెను. Ph: 6304614531. NT-319385

FLAT FOR SALE



★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-314489

FLAT FOR SALE

★2BHK W/F Ground Floor, 1137 Sft., 35.1 Sq.yds. UDS, Semi Gated 6yr. Old. Price-88LK, Slightly Negotiable @ Masjidbanda, Kondapur, Ph.No. 8978982622 & 9000321789. NT-319817

★2&3 BHK Flats available @ Near Aparna Hill Park, Chandanagar, 1150 Sft., 2nd Floor, West Facing, 1350 Sft., 1st & 3rd Floor, East Facing, HMDA Approved, Car Parking available. Contact: 8978947143. NT-315995

HOUSE FOR SALE

★HMDA Layout INDP Houses 167 Sq.yds. 72L, 1290 Sft. Ready to occupy, WGL H/W, Annojiguda, ORR Service Rd. to 500 Mters. at Ghanapur. 9348101666 / 9966066662. NT-313881

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073. NT-319433-All

టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్

★యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా "టైలర్స్" మరియు "కట్టింగ్ మాస్టర్స్" కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319360

MACHINE FOR SALE

★బ్రాండెడ్ సుగర్ కేన్ జ్యూస్ మెషీన్ సేల్ అండర్ వారంటీ 100% 304 స్టెయిన్‌లెస్ స్టీల్ & వేస్ట్ కలెక్షన్ బాక్స్‌తో అమ్మకానికి కలదు. 9841590596. NT-319821

HOME TUTIONS

★Home Tutions for Classes upto 10 (CBSE / ICSE / STATE), Intermediate, Degree, BE / B.Tech., IIT & NEET Foundation, Mains & Advanced, Chess by Talented Tutors. Welcome Male, Female Tutors. Contact: Ascent Study Circle, Ph: 9912353330, 9912340561. NT-319715

CHANGE OF NAME

★I, RASAGNA PABBA, D/o. Shivakumar Pabba, R/o. 5-3/2/7/A, Annapurna Colony, Boduppal, Medipally (M), Medchal-Malkajgiri Dist- 500 092 (TS). I Changed My Name as *RASAGNYA* PABBA from *RSAGNA* PABBA. NT-319951

★I, PADMA TIRUMALA, W/o. Yerra Hanumantha Rao, R/o. H.No. 8-8-15/29, Dwarakamai Nagar, Dilkushnagar, Behind IDPL Colony, Balanagar, Hyderabad have Changed My Name to YERRA PADMAVATHI for all future purposes. NT-08921

★I, RANGASHALI SANTOSH KUMAR, R/o. 1-3-183/40/22/6/B, P.No. 41, P&T Cly., Gandhinagar, Sec'bad, Hyd., TS. Changed My Name as RANGASHALI SANTOSH, S/o. Narsimulu. NT-315996

CHANGE OF NAME

★I, VINEELAA KAKARAPARTHY, W/o. Marthy Chandra Sekhar, R/o. G1, Sri Castle, Plot 107, Srinivasa Nagar Colony, Nizampet, Hyd-90, Telangana, that I have Changed My Name to VINEELA KAKARAPARTHI for all future purposes. NT-319389

★I, SHAMA, D/o. V Hanumanth Rao, R/o. 10-2-318/50, Near Meena Garden Function Hall, Vijay Nagar Colony, Hyd-57, Telangana, that I have Changed My Name to SHAMA RAO for all future purposes. NT-319390

★I, GAVINI RAVI CHAND, S/o. G.Samba Shiva Rao, R/o. Plot No. 3/P, Ganesh Nagar, Opp: Ganesh Residency, Chintal, Quthbullapur, Medchal-Malkajgiri, Hyd-55, TS, have Change My Name as "GAMINI RAVI CHAND". NT-319833

LOST

★I, SRI DUGANA MOHANA RAO, S/o. Dugana Mukhalingam, 55 Yrs., R/o. C-68, Railway Quarters, Prashanth Nagar, Near Ayyappa Temple, Malkajgiri, Hyd., Medchal-Malkajgiri Dist-047, TS. I submit that I had Lost/misplaced My Plot No. 23, Sy.No. 72 (Open Land-Raigiri) Original Document vide Document No. 1674/2003 in the Name of SRI DUGANA MOHANA RAO, S/o. Dugana Mukhalingam, while I Renovation My House at Prashanth Nagar Railway Quarters. If found, plz. Call: 8790058195. NT-96498

పోయినది

★సోహన్‌లాల్, తండ్రి: భురారామ్ చౌదరి, R/o. ఇం.నెం. 11-15-178/A, జింకాల్ భావి కాలనీ, డాక్టర్ కాలనీ, రోడ్ నెం. 5A, సరూర్ నగర్, R.R. జిల్లా వాసినైన నేను నెం. 11577/1989, తేది: 16-08-1989 కలిగిన నా ఆస్తి ఒరిజినల్ సేల్‌డీడ్ లింక్ డాక్యుమెంట్‌ను 25-01-2024న జింకలభావి కాలనీ నుండి సరూర్ నగర్‌కు నా బైక్‌పై ప్రయాణిస్తుండగా పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికితే సంప్రదించండి: 9440498399. NT-319714

★సూరంపల్లి వెంకట నాగేశ్వరరావు, తండ్రి: పైడిరాజు, వయస్సు: 71 సం॥లు, వృత్తి: రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి, R/o. ఇం.నెం. 16-2-742/H/1, రెవెన్యూ బోర్డ్ కాలనీ, మలక్‌పేట్, హైదరాబాద్ వాసినైన నేను నెం. 2946/2002, తేది: 02-12-2002 కలిగిన నా ఒరిజినల్ సేల్‌డీడ్ డాక్యుమెంట్‌ను 25-01-2024న మలక్‌పేట్ నుండి తిరుమల హిల్స్‌కు ప్రయాణిస్తుండగా పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికితే సంప్రదించండి: 9866695643. NT-319714

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

గచ్చిబౌలి కార్యాలయంలో వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ వినీత్

డ్రగ్స్ విక్రయదారులపై..

సైబరాబాద్‌లో డేగ కన్ను

ఇద్దరి అరెస్టు.. రూ. 8 లక్షల డ్రగ్స్ స్వాధీనం

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 8: డ్రగ్స్ విక్రయదారులపై సైబరాబాద్ పోలీసులు డేగ కన్ను పెట్టారు. కమిషనరేట్ పరిధిలో మత్తు పదార్థాల విక్రయంతో ప